క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలంలోని బుగ్గ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సపావట్‌లక్ష్మి ఇటీవల పాముకాటుకు గురై చనిపోయింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రమాద బీమా కింద లక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కును ఆయన అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మండల ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జయానందం, నాయకులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

ఆమనగల్లు: అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ బైకని యాదమ్మ అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించే మురుగు కాలువ నిర్మాణ పనులను బుధవారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్‌లతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, కౌన్సిలర్‌లు విజయ్‌కృష్ణ, చెన్న కేశవులు, నాయకులు శ్రీకాంత్‌సింగ్, బైకని శ్రీశైలంయాదవ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

సీఎంకప్-2023 క్రీడలపై సమీక్ష

మంచాల: మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని మంచాల ఎంపీపీ నర్మద కోరారు. బుధవారం మంచాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 15, 16, 17 తేదీల్లో మండల స్థాయిలో అథ్లెటిక్స్, కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో 15నుంచి 36 సంవత్సరాల వయస్సులోపు యువతీయువకులు పాల్గొనవచ్చన్నారు. తహసీల్దార్ అనిత, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ తేజ్‌సింగ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'సంక్షేమ' భవనానికి శంకుస్థాపన

తుర్కయంజాల్: దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితా ధన్‌రాజ్ గౌడ్ అన్నారు. బుధవారం పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లోని 24వ వార్డు మిథానీ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

'పది'లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

- కార్పొరేట్‌కు దీటుగా జీపీఏలు కైవసం
- అభినందించిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



శ్రావణ్‌కుమార్ (9.8) | శ్రీనిధి (9.7) | అనుష (9.7 జీపీఏ) | రాకేశ్ (9.0జీపీఏ) | సంజన (9.5) | శృతి (9.5) | ఐశ్వర్య (9.5)



హారిక (9.5 జీపీఏ) | జయచరణ్ (9.5) | పూజిత (9.5 జీపీఏ) | ఆశ్విని (9.5) | ఎవన్ (9.3 జీపీఏ) | బిందు (9.2 జీపీఏ) | రాజేశ్ (9.2జీపీఏ)

యాచారం: మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గునుగల్ ఆదర్శ పాఠశాల, యాచారం కేజీబీవీ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 79శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 538 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 426 మంది ఉత్తీర్ణత సాధించారు. నందివనపర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ముచ్చర్ల సాయికిరణ్, మాల్ ఉన్నత పాఠశాలకు చెందిన రాజు 10 జీపీఏ సాధించారు. అదే విధంగా యాచారం ఉన్నత పాఠశాలకు చెందిన మానస, చింతుల్ల ఉన్నత పాఠశాలకు చెందిన హరిక, గునుగల్ ఆదర్శ పాఠశాలకు చెందిన హరిక 9.7 గ్రేడ్లు సాధించారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 387 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 348 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ సర్దార్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఇబ్రహీంపట్నం మండలంలో..

ఇబ్రహీంపట్నం: నల్లకంచెబాలికల,ఇబ్రహీంపట్నం బాలుర గురుకుల విద్యాలయ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు కేజీబీవీ, మోడల్ స్కూల్‌ను కలిపి 623 మంది పది పరీక్షలు రాయగా 551 మంది (88 శాతం) ఉత్తీర్ణులయ్యారు. నల్లకంచె బాలికల గురుకుల పాఠశాలలో సింధూజ, నిశిత 10/10 జీపీఏ సాధించారు. 83 మంది పది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. సరయూ, మానసా, వర్ష, నిఖిత 9.8 జీపీఏ సాధించారు. ఇబ్రహీంపట్నంలోని బాలుర గురుకుల విద్యాలయంలో 68 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఫలితాలు సాధించారు. కే. మహేందర్ 9.7 జీపీఏను పొందారు.

ప్రభుత్వ పాఠశాలల్లో...

రాయపోల్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతిలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నిమ్మి 10/10 జీపీఏ సాధించారు. శేరిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో 96 శాతం, ఇబ్రహీంపట్నం జెడ్పీహెచ్ఎస్ (బాలికల)లో 95 శాతం, మంగల్‌పల్లి పటేల్‌గూడ జెడ్పీహెచ్‌లో 71శాతం, కొంగరకలాన్ జెడ్పీహెచ్ఎస్‌లో 83శాతం, ఎల్మినేడు జెడ్పీహెచ్ఎస్‌లో 80శాతం, ఇబ్రహీంపట్నం బాలికల ఉర్దూ మీడియం జెడ్పీహెచ్ఎస్ 82శాతం, పొల్కంపల్లి జెడ్పీహెచ్ఎస్ 81శాతం, ఆదిబట్ల జెడ్పీహెచ్ఎస్ 67శాతం, చర్లపటేల్‌గూడ జెడ్పీహెచ్ఎస్ 91 శాతం, పోచారం జెడ్పీహెచ్ఎస్ 100శాతం, నాగన్‌పల్లి ఎంపీయూపీఎస్ జెడ్పీ 97 శాతం, బొంగ్లూర్ మోడల్‌స్కూల్ 96 శాతం, ఇబ్రహీంపట్నం కేజీబీవీ 80శాతం, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల 83శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్: 2022–23 విద్యాసంవత్సరం పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కడ్తాల్ మండలంలో 93.15% మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కడ్తాల్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియానికి సంబంధించి 105 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 94 మంది ఉత్తీర్ణులయ్యారు. పవన్ 9.3 జీపీఏ, రాజేశ్ 9.2 జీపీఏ, రాకేశ్ 9.0 జీపీఏ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం జంగయ్య తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థినులకు 73 మంది ఉత్తీర్ణత సాధించారని.. భవానీ 9.3 జీపీఏ, బిందు 9.2 జీపీఏ, సమ్రీన్‌బేగం, లక్ష్మీప్రసన్న 9.0 జీపీఏ సాధించారని హెచ్ఎం విజయ తెలిపారు. కస్తూర్బా గాంధీలో 41 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించగా.. వైష్ణవి, సంజన, శృతి, ఐశ్వర్య, హరిక, 9.5 జీపీఏ సాధించినట్లు పాఠశాల ఎస్ఓ అనిత తెలిపారు. ఏక్వాయిపల్లి ఉన్నత పాఠశాలలో 9 మందికి 9మంది పాసయ్యారని పాఠశాల హెచ్ఎం అరుణ తెలిపారు. చరికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 23మందికి 23మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం తిరుపతయ్య తెలిపారు. రావిచేడ్‌లో 43మంది విద్యార్థులకు 39మంది ఉత్తీర్ణత సాధించగా, మహేశ్‌కుమార్ 9.2 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం దేవేందర్‌రెడ్డి తెలిపారు. ముద్వీన్ పాఠశాలలో 36మందికి 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రావు తెలిపారు. మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 43 మందికి 43 మంది ఉత్తీర్ణత సాధించగా, గణేశ్ 9.0 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం బాలరాజు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 380 మంది విద్యార్థులకు 354 మంది ఉత్తీర్ణత సాధించి 93.15శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోట సర్దార్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్‌గా గౌస్ పాషా..

హయత్‌నగర్: బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. మండలంలోని తొర్రూర్ పాఠశాలకు చెందిన గౌస్‌పాషా 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారని ఎంఈఓ హీర్యానాయక్ తెలిపారు. మండలంలో మొత్తం 802 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 648 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిచారు. 80.8 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గౌస్‌పాషాను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానించారు.

మంచాల మండలంలో..

మంచాల: మంచాల మండలం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 356 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 238 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆరుట్ల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆరుట్ల గ్రామానికి చెందిన శ్రావణ్‌కుమార్‌రెడ్డి 9.8 జీపీఏ సాధించాడు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్‌రెడ్డిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఆమనగల్లు మండలంలో..

ఆమనగల్లు: ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆమనగల్లు బాలుర ఉన్నత పాఠశాల నుంచి 87 మంది విద్యార్థులకు 60 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులకు 114 మంది, బస్టాండ్ ఉన్నత పాఠశాలలో 14 మందికి నలుగురు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 78 మందికి 76 మంది, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 34 మందికి 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ సర్దార్‌నాయక్ తెలిపారు.

మాడ్గుల మండలంలో.....

మాడ్గుల మండలంలోని అందుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అవురుపల్లి ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సర్దార్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మాడ్గుల ఉన్నత పాఠశాలలో 83 మందికి 80 మంది, ఇర్విన్ ఉన్నత పాఠశాలలో 84 మంది విద్యార్థులకు 81 మంది విద్యార్థులు, కొల్కులపల్లి ఉన్నత పాఠశాలలో 39 మంది విద్యార్థులకు 37 మంది, ఆర్కపల్లి ఉన్నత పాఠశాలలో 18 మందికి 18 మంది, అవురుపల్లి ఉన్నత పాఠశాలలో 26 మందికి 26 మంది, నాగిళ్ల ఉన్నత పాఠశాలలో 64 మందికి 61 మంది, కలకొండ ఉన్నత పాఠశాలలో 21 మందికి 17 మంది, అందుగుల ఉన్నత పాఠశాలలో 11మందికి 11మంది విద్యార్థులు, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 39 మందికి 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ తెలిపారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఈ సందర్భంగా ఎంఈఓ అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సత్తాచాటిన 'ఆదర్శ' విద్యార్థులు..

ఇబ్రహీంపట్నం రూరల్: పది ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ఆదర్శ పాఠశాల విద్యార్థులు 96.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. కె.అనుష (9.7), వీ.శ్రీనిధి (9.7), టీ.జయశరణ్‌రెడ్డి(9.5), వీ.కీర్తి(9.5), సాయిపూజిత(9.5) జీపీఏ సాధించినట్లు ప్రిన్స్‌పాల్ లావణ్య తెలిపారు. ఎంపీపటేల్‌గూడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కె. అశ్విని (9.5), ఎండీ సమ్రీన్(9.2), కె.రామలక్ష్మి (9.3) జీపీఏ సాధించారు. నాగన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

వడ్డెరులకు భూమి కేటాయించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యాదయ్య



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వడ్డెర వృత్తిదారులు

తుర్కయంజాల్ : కొహెడలోని సర్వే నంబర్ 774లో 4 ఎకరాల ప్రభుత్వ భూమిని వడ్డెర కార్మికులకు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం రాగన్నగూడలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట వడ్డెర వృత్తిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. కొహెడలోని నాలుగు ఎకరాల భూమిలో నిజాం కాలం నుంచి రాళ్లు కొడుతూ జీవనం కొనసాగిస్తున్నారని, వడ్డెర వృత్తిదారులకు న్యాయం చేయకపోతే ఎంతటి పోరాటానికైన సిద్ధం అని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆర్డీఓ వెంకటాచారికి వినతి పత్రం అందజేశారు. నాయకులు శివకుమార్, యాదయ్య, ఆంజనేయులు, దాసు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లి వీఆర్ఏ మృతి

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న శేఖర్ (38) సోమవారం మృతిచెందాడు. దహన ఖర్చుల నిమిత్తం ప్రభుత్వపరంగా మంజూరైన రూ.పదివేలు తక్షణ సహాయంగా సీనియర్ అసిస్టెంట్ బాలవర్ధన్ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేటకు చెందిన మంజులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.24,000 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. బుధవారం మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలి

వైఎస్సార్‌టీపీ నేత అర్జున్‌రెడ్డి

ఆమనగల్లు: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌టీపీ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆమనగల్లుపట్టణంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర కల్పించాలన్నారు. వైఎస్సార్‌టీపీ నాయకులు ఫిరోజ్, శివ, మధు, రాకేశ్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కల్వకుర్తి టీడీపీ ఇన్‌చార్జి యాదీలాల్ డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. టీడీపీ నాయకులు ఖాదర్, వెంకటేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.